మువ్వన్నెల రెపరెపలు

- వాడ వాడలా ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



తిరువూరు పార్టీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న పార్టీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు



నూజివీడులోని పెద్ద గాంధీబొమ్మ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

తిరువూరు: స్వాతంత్య్ర దినోత్సవాన్ని తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరువూరులో ఎమ్మెల్యే కే శ్రీనివాసరావు తిరువూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నగర పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం అందజేశారు. తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో కే మాధురి, తిరువూరు తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ ఉదయభాస్కర్, పోలీసు స్టేషన్లో ఎస్‌ఐ సత్యనారాయణ జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. నగర పంచాయతీ కార్యాలయం, రాజుపేట ఎంపీపీ స్కూల్‌లో నగర పంచాయతీ చైర్‌పర్సన్ కే నిర్మల, తిరువూరు గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ పద్మావతి, శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ పీ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. శ్రీనిధి స్కూల్, ఐడియాస్ సేవా సంస్థల్లో స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో..

తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ తిరువూరు మండల, పట్టణ అధ్యక్షుడు తాళ్ళూరి నవీన్, చలమాల సత్యనారాయణ, తిరువూరు జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రా రెడ్డి, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, ప్రకాష్‌రెడ్డి, పార్టీ నాయకులు గజ్జల సీతారామారావు, వెంకటేశ్వర రెడ్డి, ఆదినారాయణ, దినేష్, రాజ్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా గంపలగూడెం గీతాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. 150 మీటర్ల మువ్వన్నెల జెండాతో పాఠశాల నుంచి గంపలగూడెం గాంధీ బొమ్మ సెంటర్ వరకు ఈ ర్యాలీ జరిపారు. పాఠశాల నిర్వాహకులు మురళీకృష్ణ, నాగార్జున, శ్రీనివాసరెడ్డి, రామచంద్రరావు, స్థానిక న్యాయవాది గోగిరెడ్డి కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. పెనుగొలను శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ శ్రీలత జాతీయ పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీలక్ష్మి జాతీయపతాకం ఆవిష్కరించారు. మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి.

ఏకొండూరు మండలంలో..

మండలంలో స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి. మండల పరిషత్, తహసీల్దారు కార్యాలయం, వెలుగు కార్యాలయం, పోలీస్‌స్టేషన్, కస్తూరిబా విద్యాలయ, అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, ఏకొండూరు, చీమలపాడు, కంభంపాడు, కోడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయపతాకాలు ఆవిష్కరించారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ సీపీ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్‌లు జోగి రాము, గుజ్జా శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిక్కిలి శరభయ్య, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు పచ్చిగోళ్ల పండు, పట్టణ అధ్యక్షుడు పోరంకి శ్రీనివాసరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పార్టీ అనుబంధ విభాగాలకు చెందిన జయరాజు, దయాకర్, కోటేశ్వరరావు, ఈశ్వరి, పఠాన్ నాగుల్‌మీరా, రాజేష్, మేడా రాధ, పాల్గొన్నారు. కొండపల్లిలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కమిషనర్ రమ్యకీర్తన జెండా వందనం చేశారు. జాతీయ నేతలకు నివాళ్లర్పించారు. వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. కొటికలపూడిలో గ్రామ సర్పంచి రెంటపల్లి నాగరాజు పాల్గొన్నారు.

ఎన్టీటీపీఎస్‌లో చీఫ్ ఇంజినీర్ శివ రామాంజనేయులు జాతీయ జెండా ఎగురవేశారు. నిమ్రా కళాశాలలో అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి, కొండపల్లిలో ఎంసీపీఐ మండల కార్యదర్శి కలకోటి బసవయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు బాల కోటేశ్వరరావు, రేగళ్ల రఘునాథ రెడ్డి, టి.మాధురి, డీసీసీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ జెండా ఎగురవేశారు. మూలపాడు జెడ్పీ పాఠశాలలో జయభారతి ట్రస్ట్ సభ్యులు ప్రతిభ కలిగిన విద్యార్థులకు రూ.10 వేలు నగదు పారితోషికం అందించారు. కేతనకొండ ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులతో మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తన జెండా ఆవిష్కరణ చేశారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, పాల్గొన్నారు.

విజయవాడరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తూరు తాడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి వి.గోపాలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపసర్పంచి పి.శేఖర్, పలువురు వార్డు సభ్యులు, గ్రామ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కె.రాంబాబు, పంచాయతి కార్యదర్శి ఎస్.దుర్గాప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. పైడూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి వి.శీతారామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యురాలు బయ్యారపు కల్పన పలువురు గ్రామస్థులు, పంచాయతి కార్యదర్శి వీరబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. రాయనపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి కాటంనేని కళ్యాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యురాలు అంగిరేకుల రమాదేవి, కాటంనేని పూర్ణచంద్రరావు, శీలంనేని సాంబశివరావు, పంచాయతి కార్యదర్శి వెంకటస్వామి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. జక్కంపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ప్రసన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, ఎన్‌సీసీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు, గోగుల మూడి సాంబశివారెడ్డి, ప్రసంగించారు. స్ఫూర్తి క్లబ్ సభ్యులు దేశ భక్తి గేయాలు ఆలపించి అలరించారు. తిరంగా రంగోలీ, తిరంగా రాఖీ తయారీ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రవి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో..

మైలవరం: స్థానిక మూడు విగ్రహాల సెంటర్‌లో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వెంకట్రావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పాలా నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మైలవరం మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక పార్టీ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. బీజేపీ, సీపీఎమ్, సీపీఐ, టీడీపీ, జనసేన పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆయా పార్టీల నాయకులు ఆవిష్కరించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

రెడ్డిగూడెం తహసీల్దారు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, స్థానిక గ్రామ సచివాలయాల్లో స్థానిక నాయకులు జాతీయ జండాను ఆవిష్కరించారు. కోర్టు, పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గ్రంథాలయంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

రక్తదాన శిబిరం

మైలవరం: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మైలవరంలోని జాలీ స్విమ్మింగ్ పూల్ కార్యాలయంలో లంక లితీష్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరువూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. మునుకుళ్ళ, ముష్టికుంట్ల, కోకిలంపాడు, గానుగపాడు, వావిలాల, మల్లేల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, గ్రామ సచివాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పోటీలు నిర్వహించారు.

జి.కొండూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం, లైబ్రరీ వద్ద జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. జాతీయ నాయకుల విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జి.కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, మండల కో ఆప్షన్ సభ్యుడు హుస్సేన్, ఎంఈఓ పజ్జూరు నరసింహారావు, ఏఓ ఈశ్వరి దేవి, పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు, వేములకొండ విష్ణు, ఉంద్రకొండ నాగరాజు, గోవింద్, వేములకొండ నాని, యగ్నేష్, కిషోర్, పజ్జూరు గోపి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్య్ర వేడుకలు

ముసునూరు: మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, ఎస్‌ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, ఎంపీపీ కొండా దుర్గాభవాని, వైస్ ఎంపీపీ రాజానాయన, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యాలయాల వద్ద జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, తహసీల్దార్ డి.ప్రశాంతి, ఎంఈఓ సుబ్బారావు, ఎస్సై ఎం.చిరంజీవి, వైద్యాధికారులు షకీనా ఇవాంజిలిన్, రమ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

చాట్రాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవం శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుగూడెం సచివాలయంలో సర్పంచ్ దేశిరెడ్డి హైమావతి జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు దేశిరెడ్డి రాఘవరెడ్డి, పుచ్చకాయల సుబ్బారెడ్డి, మోరంపూడి నాగేశ్వరావు, పరసా చెన్నారావు, ఎంపీపీ లంకా నిర్మల, వైస్ ఎంపీపీ చల్లగుళ్ల జగన్‌మోహనరావు, సర్పంచ్ దామెర ఉషా, ఎంపీటీసీ సంకు శివకుమారి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు వైఎస్సార్ సీపీ నూజివీడు నియోజకవర్గ పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు చెలికాని బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్య్రం

నూజివీడు: ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్రమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మేకా ప్రతాప్ అప్పారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గుర్రంగేటుపై ఉన్న విజయ అప్పారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్‌చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

నూజివీడు: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయస్థానాల ఆవరణలో, ట్రిపుల్‌ఐటీలో, మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగశైలజ, ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ జాతీయ జెండాలను ఎగురవేశారు. సీఐ కొప్పిశెట్టి రామకృష్ణ, పట్టణ సీఐ పి.సత్యశ్రీనివాస్, ఎస్సై జ్యోతీబసు, డీఎస్పీ కేవీవీఎన్ ప్రసాద్, ఎక్సైజ్ సీఐ మస్తానయ్య జాతీయ పతాకాలను ఎగురవేశారు. ట్రిపుల్‌ఐటీ ఏఓ లక్ష్మణరావు, డీఎస్‌డబ్ల్యూవో రాజేష్, చీఫ్ వార్డెన్ సురేష్, అసోసియేట్ డీన్ రఘు, మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకటరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి మండలంలో..

ఆగిరిపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భార్గవి ఆధ్వర్యంలో ఎంపీపీ గోళ్ల అనూష జెండా ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్ జెండా ఎగరవేశారు. వట్టిగుడిపాడులో భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు పొలదు గుశ్రీనివాసరావు ఆధ్వర్యంలో 110 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు.

300 అడుగుల జాతీయ జెండాతో..

చాట్రాయి: మండలంలోని చనుబండ గ్రామంలో శుక్రవారం 300 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు బురె శ్రీకర్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట: మండలంలో అన్ని గ్రామాల్లో స్వాతంత్య్రదినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి జాతీయ జెండాను ఎగురవేశారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ సీహెచ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్య్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ ఈఓ హరి క్రిష్ణ కుమార్, ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, ఎంపీటీసీ సభ్యుడు జి మల్లయ్య, సీనియర్ నాయకులు ముంగా జయరాజు, పల్లెపాం లక్ష్మయ్య, నటరాజ్, కోటేశ్వరరావు, లాలయ్య, లకుం పవన్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, సహకార సంఘాల వద్ద, లయన్స్‌క్లబ్ వద్ద జాతీయ జెండాను ఎగురువేశారు. అన్ని గ్రామాల సచివాలయాల వద్ద ఆయా గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండా ఎగురవేశారు.



తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న ఆర్డీవో మాధురి



మైలవరం ఎల్‌బీసీలో బహుమతుల ప్రదానం



మైలవరంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వేడుక



ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్‌లో మహనీయులకు నివాళి



చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో వేడుక



చనుబండలో 300 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పుష్పలత ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు చేసిన కవాతులు ఆకట్టుకున్నాయి. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాజశేఖర్ జెండా ఎగరవేశారు. జెడ్పీటీసీ సభ్యులు పిన్నిబోయిన వీరబాబు, ఏఓ అబ్దుల్ సలాం, డెప్యూటీ తహసీల్దార్ పవన్‌కుమార్, ఆర్‌ఐ యూనస్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుక



విస్సన్నపేట గ్రామ పంచాయతీ వద్ద..



ముసునూరులో ఎంపీపీ, జెడ్పీటీసీ జెండా వందనం



గంపలగూడెంలో విద్యార్థుల తిరంగా ర్యాలీ



నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా వందనం



నూజివీడులోని కోర్టు భవనాల ఆవరణలో..

- **దాత సహకారంతో ప్రహరీ నిర్మాణం**

ముసునూరు: అంగన్‌వాడీ కేంద్రం అభివృద్ధికి దాతల సేవలు అభినందనీయమని ఐసీడీఎస్ నూజివీడు ప్రాజెక్టు సీడీపీఓ విజయకుమారి అన్నారు. వలసపల్లి 143వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన దాత కొల్లి శ్రీరామ కృష్ణ బెనర్జీ రూ.1,40,000 సొంత నిధులతో 171 అడుగుల పొడవున ప్రహరీ నిర్మించారు. శుక్రవారం దాత ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. దాతను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు అభినందించారు.

- **శ్రావణ శుక్రవార ప్రత్యేకపూజలు**

ముసునూరు: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మండలంలోని కాట్రేనిపాడు శివారు హరిశ్చంద్రపురం కోదండ రామాలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి మహిళలు పెద్ద సంఖ్యలో పూజాదికాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, 108 స్త్రీమూర్తులను గావించి పూజలు చేశారు. సమీప గ్రామ మహిళలు కూడా పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

- **త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం**

కొటికలపూడి(ఇబ్రహీంపట్నం): కొటికలపూడి పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే వీవీ కృష్ణప్రసాద్ త్రిసభ్య కమిటీ సభ్యులు యేడులూరి వెంకటశివ, పగడాల శ్రీనివాసరావు, షేక్ మీరావలితో ప్రమాణం చేయించారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం జెడ్పీ పాఠశాలలో వార్డు కౌన్సిలర్‌లు జల్లి జ్యోతి, రావి ఫణి జాతీయ జెండా ఎగురవేశారు. హెచ్‌ఎం సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

- **ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం**

తిరువూరు: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని తిరువూరు ఆర్టీసీ బస్టాండులో ఎమ్మెల్యే కే శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఉచిత ప్రయాణ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్డీవో కే మాధురి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ కే నిర్మల, కమిషనర్ మనోజ, తహసీల్దారు ఉదయభాస్కర్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

- **ట్రైసైకిళ్లు, బియ్యం పంపిణీ**

ఇబ్రహీంపట్నం: ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, బియ్యం, నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం స్థానిక శక్తినగర్ కమ్యూనిటీ హాల్ వద్ద శుక్రవారం జరిగింది. ఆర్థిక సహకారం అందించిన మహ్మద్ నాజిమం దంపతులకు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.విజయ్, మేకల భానుమూర్తి, అక్షర వికలాంగుల సంఘం అధ్యక్షుడు నూర్‌బాషా పాల్గొన్నారు.

- **శాకాహారం ఆవశ్యకతపై ర్యాలీ**

విస్సన్నపేట: పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో శాకాహారం ర్యాలీ విస్సన్నపేట పురవీధుల్లో శుక్రవారం నిర్వహించారు. శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కరపత్రాలు పంపిణీ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీకి చెందిన జగ్గవరపు రంగారెడ్డి, బాలిన వెంకటరమణ పాల్గొన్నారు.

- **విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేత**



నరసాపురం(విస్సన్నపేట): మండలంలోని నరసాపురం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో తంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కింద అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు శుక్రవారం బ్యాంకు మేనేజర్ నరసింహారావు ప్రైజ్ మనీ అందజేశారు. 5,6,7 తరగతి విద్యార్థులకు రూ.3 వేలు, 8,9,10 తరగతి విద్యార్థులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. సర్పంచ్ నాగమణి, ప్రిన్సిపాల్ ఎండీ శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ రత్నకుమారి పాల్గొన్నారు.

- **వాహనాల తనిఖీ**

నూజివీడు: పట్టణంలో శుక్రవారం ఎస్సై కె.నాగేశ్వరరావు వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడటం చేయకూడదన్నారు.

అర్బన్ పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించాలి

మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు డిమాండ్



నూజివీడు: పట్టణ పరిధిలోని ఎమ్మార్ అప్పారావు కాలనీలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.83 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని వెంటనే ప్రారంభించి కాలనీవాసులకు వెంటనే వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేకా వెంకట ప్రతాప్‌అప్పారావు డిమాండ్ చేశారు. ఎమ్మార్ అప్పారావు కాలనీలో నిర్మించిన భవనాన్ని శుక్రవారం ప్రతాప్ అప్పారావు కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. కాలనీలో సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదని పలువురు మహిళలు ఆయనకు విన్నవించారు. నాలుగు రోజులకు ఒకసారి మంచినీళ్లు వస్తున్నాయని చెప్పారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రజలను ఇబ్బందులు పెట్టడం దారుణమన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు పరామర్శ

ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలోని వైఎస్సార్ సీపీ నాయకులు దుప్పల వెంకటేశ్వరరావు తల్లి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు వెంకటేశ్వరరావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మచ్చాహరిబాబు, జెడ్పీటీసీ సభ్యులు పిన్నిబోయిన వీరబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నక్కనబోయిన శ్రీమన్నారాయణ, కంబాల ప్రదీప్, దాసరి రామారావు, కరుణాకర్, ఎస్‌కే సుభాని, గుండ్ల హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రకటన

Ms. Shriram Finance Ltd [illegible]